# కోడిపందాలు కోసం మొదలైన కసరత్తు

## - కోడిపందాలకు అడ్డాగా జనార్దనవరం గడ్డ - పోలీస్ హెచ్చరికలు బరాబరే



ప్రభాతవార్త చాట్రాయి : సంక్రాంతి పండుగ వచ్చిందంటే కోడిపందాలుకు అడ్డాగా చాట్రాయి మండలంలోని జనార్ధనవరం గ్రామం అని చెప్పవచ్చు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని నలుమూలల గ్రామాల నుండి జనార్ధనవరం గ్రామం కోడిపందాలకు రావడం అనాదిగా అనువాయితీగా వస్తోంది. ఈ ఏడాది మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామంలో కూడా కోడిపందాలు వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. కోడిపందాలు వేయటానికి వీలులేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేయడం ఆ తరువాత ఓకే చేయటం సర్వ సాధారణంగా జరుగుతున్న విషయమే. అయితే పండగ ముందు రోజు వరకు కోడిపందాలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేయటమే కాకుండా మైకు ద్వారా కూడా ప్రచారం చేస్తూ ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన నాటినుండి కోడిపందాలు యధావిధిగా జరుగుతున్నాయి. సంక్రాంతి మూడు రోజులు డబ్బును పేదవారు సైతం లెక్కచేయకుండా పందాలు కాయటం చేస్తుండటం వల్ల కొట్లాది రూపాయలు ఈ మూడు రోజులు పందాల బరిలో చేతులు మారుతుంటాయి. జనవరి ఒకటో తారీఖు నుండి ఈ ఏడాది సంక్రాంతి పండుగకు పందాలు ఉన్నాయా లేవా అనే చర్చ ప్రతి గ్రామంలో జరుగుతూనే ఉంటుంది. పోలీసులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ నాయకులు పందాల కోసం పైరవులు చేస్తూ ఉంటారు. సంక్రాంతి పండగ కోసం కోడిపుంజులను జీడిపప్పు ఇతర బలమైన ఆహారాన్ని పుంజులకు తినిపించి పందానికి సిద్ధం చేస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో పెంచే పుంజులు ఒక్కొక్కటి పదివేల నుండి 50 వేల వరకు పలుకుతా ఉంటాయి. ఏది ఏమైనా కోడిపందాలు వేసేందుకు నాయకులు బరిని సిద్ధం చేస్తుండగా పోలీసులు మాత్రం తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**కోడిపందాలు వేయొద్దు**

ఇదిఇలా ఉండగా చాట్రాయి ఎస్సై రామకృష్ణ సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు వేయరాదని జూదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయి అని కోడిపందాలు కోసం కాలు దువ్వే వారిపై బైండోవర్ కేసులు పెడుతున్నట్లు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## యూరియా కొనుగోలు లో రైతులను ఇబ్బంది పెడితే కేసులు తప్పవ్

### -జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం టౌన్, జనవరి 6 : ప్రభాతవార్త: జిల్లా, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల తయారీ కంపెనీల ప్రతినిధులు, హెూల్ సేల్, రిటైల్ డీలర్లతో యూరియా లభ్యత, అమ్మకం ధరలు, యూరియాతోపాటు అదనపు ఉత్పత్తులను కొనమని ఇబ్బంది పెట్టడం తదితర అంశాలపైసోమవారం జాయింట్ కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల హెూల్ సేల్, రిటైల్ డీలర్లు యూరియాతోపాటు జింక్, గుళికలు ముడిపెట్టి కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్న విషయం రైతుల ద్వారా తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇటువంటి చర్యలను ఉపేక్షించబోమని ఎవరైనా డీలర్లు రైతులను యూరియాతోపాటు అదనపు ఉత్పత్తులు కొనాలని వారి బలవంతం చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి ఎస్ ఎఫ్ సి, ఇఫ్కో, సిఐఎల్, ఎన్ఎఫ్ఎల్, ఆర్ సి ఎఫ్ ఎంసిఎఫ్ఎల్, ఐపిఎల్ కంపెనీల ప్రతినిధులతో యూరియాతో పాటు అదనపు ఉత్పత్తుల లింకుపై మాట్లాడారు. ఆయా కంపెనీ ప్రతినిధులు యూరియాతోపాటు ఎటువంటి అదన ఉత్పత్తులు తీసుకోవాలని చెప్పడం లేదని, రైతులకు అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేయవలసిందిగా డీలర్లకు తెలియజేశామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ యూరియాతో అదనపు ఉత్పత్తులు కొనుగోలు ముడి పెట్టబోమన్నారు. రాబోయే రెండు నెలలు రైతులకు యూరియా సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆర్ ఎస్ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు 30 మంది రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ప్రతి మండలంలో 100 మంది రైతులతో ఐవీఆర్ఎస్ ద్వారా మాట్లాడి యూరియా సరఫరా, ఎమ్మార్పీ ధరలు, లింకు ఉత్పత్తులు తదితర అంశాలపై అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లాలో యూరియా సరఫరా, అమ్మకం ధరలు, లింకు ఉత్పత్తులకు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు అవార్డులు



ప్రభాత వార్త నర్సాపురం : నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా టీడీపీ అధిష్టానం నుండి అందిసన ఉత్తమ కార్యకర్త అవార్డులను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్ది రాజు ఎంపికైన ఉత్తమ కార్యకర్తలకు ప్రదానం చేసారు. ఈ రోజు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా టీడీపీ అధిష్టానం నుండి అందిన ఉత్తమ కార్యకర్త అవార్డులను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్ది రాజు గారు ఎంపికైన ఉత్తమ కార్యకర్తలకు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచిన పద్మ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి బాబ్జీ, సంకు భాస్కర్ నాయుడు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు, గుడాల సునీత, మావూరి ఆనంద్, జక్కంకాశి మరియు నరసాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచిన శ్రీ పద్మ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి బాబ్జీ, సంకు భాస్కర్ నాయుడు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు, గుడాల సునీత, మావూరి ఆనంద్, జక్కంకాశి మరియు నరసాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయండి.



తణుకు -జనవరి 6 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వము సవరణ చేసిన చట్టాలు వలన ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని ఆలిండియా లాయర్స్ యూనియన్ వర్కింగ్ అధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్ అన్నారు . బార్ కౌన్సిల్ ఎన్నికలు సందర్భంగా తణుకు బార్ అసోసియేషన్ లో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడినారు . చట్టాలు వల్ల ప్రజలకు మేలు జరగాలి గాని నష్టాలు జరగకూడదని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వము సవరించిన న్యాయ చట్టాలను ప్రజలకు గుదిబండగా ఉన్నాయ న్నా రు. భారత రాజ్యాంగం కల్పించిన వాక్ స్వతంత్రం కట్టడి చేసే విధంగా ఉన్నదని అన్నారు. న్యాయవాది వృత్తిలో న్యాయవాదులకు రక్షణ లేదని న్యాయవాదులపై అనేక దాడులు హత్యలు జరుగుచున్నాయని దేనికి సమగ్రమైన చట్టం చేయాలని సుంకర అన్నారు. చట్టాలు సవరణలు చేసేటప్పుడు అందరూ అభిప్రాయాలు తీసుకోవాలని న్యాయవాదులు వృత్తి తో పాటు సామాజిక బాధ్యత కూడా కలిగి ఉండాలని ప్రజల సమస్యలను కూడా తెలుసుకోవాలని సమస్యలపై స్పందించి ప్రభుత్వాల దృష్టికి తీసుళ్లాలని అప్పుడే న్యాయవాదులకు ప్రజల్లో మంచి పేరు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని, కోర్టు ఫీజులు ఐదు శాతం న్యాయవాదుల సంక్షమానికి బార్ కౌన్సిలకు జమ చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు . న్యాయవాది ల సమస్యలను పరిష్కరించుకొనుటకు న్యాయవాదులందరూ ఐక్యంగ పోరాడాలని ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు. బార్ కౌన్సిల్ కు జరిగే ఎన్నికలు న్యాయవాదుల సంక్షమాన్ని గీటు రాయి లాంటిదని అందువల్ల ఎన్నికల్లో ఓటుకు ప్రాధాన్యత ఇవ్వాలని న్యాయవాదుల సమస్యలు పై పనిచేసే వారికే ఓట్లు వేయాలని ఆయన న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దిగు దిగుపాటి రాజగోల్ , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోడే గోపికృష్ణ,న్యాయవాదులు కౌ రు వెంకటేశ్వర్లు, జి అంబేద్కర్, మంగిన శ్రీనివాస్ బాబా , మేక ఈశ్వరయ్య కామన మునిస్వామి, పీ.వీ.పీ లక్ష్మ వేణుగోపాల్ చౌదరి, ఎం .మణికంఠ, గూడూరి వెంకటేశ్వరరావు నేతల సోమేశ్వరరావు, మల్లీపూడి సువర్ణ రాజు, చింతపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం రోడ్డు మార్జిన్‌నే డంపింగ్ యార్డ్ చేసిన పంచాయతీ

**చెత్తను తగులబెడుతూ కాలుష్యం వెదజల్లుతున్న వల్లంపట్ల పంచాయతీ సిబ్బంది.**
**విషవాయువులతో ప్రయాణికులు, మల్లుకుంట గ్రామస్థుల విలవిల**
**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి.. చర్యలు కోరుతున్న బాధితులు**



ప్రభాతవార్త టీ నర్సాపురం : టీ. నర్సాపురం మండలం వల్లంపట్ల పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పంచాయతీ సిబ్బందే స్వయంగా రోడ్ల పక్కన చెత్త పోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వల్లంపట్ల పంచాయతీ పరిధిలోని మల్లుకుంట గ్రామం వద్ద ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న రోడ్డు మార్జిన్‌ను అక్రమంగా ః డంపింగ్ యార్డ్ఃగా మార్చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కలుషిత పొగతో అనారోగ్య ముప్పు:**

పంచాయతీలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కనే పారబోస్తున్నారు. అంతటితో ఆగకుండా, ఆ చెత్త కుప్పలకు నిప్పు పెడుతుండటంతో వెలువడుతున్న దట్టమైన కలుషిత పొగ వల్ల స్థానిక గ్రామాల ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విష వాయువుల వల్ల శ్వాసకోస వ్యాధులు రావడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు:**

ప్రధాన రహదారిపై ప్రయాణించే వారు కళ్ల మండుతున్నాయని, పొగ వల్ల రహదారి సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు మండిపడుతున్నారు.

**ప్రజల డిమాండ్:**

ఇకనైనా పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి, రోడ్డు పక్కన చెత్త పోయడం నిలిపివేసి, డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మల్లుకుంట మరియు వల్లంపట్ల గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## ప్రముఖ చిత్రకారుడు తోకల కన్నుమూత



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని పొలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ సైన్‌బోర్డు ఆర్టిస్ట్, ఆధ్యాత్మిక ప్రవృత్తి కలిగిన తోకల రామమోహనరావు (69) స్వల్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నిత్యం అందరితో కలుపుగో లుగా, ఉత్సాహంగా ఉండే రామమోహనరావు ఆకస్మిక మృతి పట్ల గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డిజిటల్ బోర్డులు అందుబాటులోకి రాకముందు కాలంలో సైన్‌బోర్డులు, బ్యానర్లు, పెయింటింగ్ పనుల్లో ఆయన ప్రతిభకు పరిసర ప్రాంతాల్లో మంచి పేరు ఉండేది. నైస్ లైన్ గ్రాఫిక్స్ సంస్థ ఏర్పాటు చేసి చిత్ర పరిశ్రమంలో పబ్లిసిటీ ఆర్టిస్ట్ గా పనిచేశారు. సినీ హాస్యనటుడు బ్రహ్మానందంతో కలసి ఉద్ధరింపు నాటకంలో తండ్రిగా ప్రత్యేక పాత్ర పోషించారు. తన పనితనంతో, అంకితభావంతో ఎన్నో సంవత్సరాలు కళారంగానికి సేవలందించారు. ఉమ్మడి రాష్ట్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, జిల్లా దళిత మోర్చా అధ్యక్షునిగా సుదీర్ఘకాలం పని చేశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, మనుమలు, మనుమరాళు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు టి. రాంబాబు స్థానిక మండలంలో ప్రముఖ పత్రికకు చెందిన ఛానల్/పత్రికా జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నారు. బిజెపి మండల అధ్యక్షులు మారుతి బిజెపి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. తోకల రామమోహనరావు మృతి పట్ల పలువురు కూటమి నాయకులు, వైసీపీ నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

## రిటైర్డ్ సబ్ జడ్జి చిన్న గంగయ్య మృతి



చెరుకువాడ (ఉండి) జనవరి 6 ప్రభాతవార్త :మండలంలోని చెరుకువాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ సబ్ జడ్జి పెరికల చినగంగయ్య (95) మంగళవారం మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హైదరాబాదు హైకోర్టుకు గంగయ్య సబ్ జడ్జిగా పనిచేశారు సోమవారం రాత్రి భోజనం అనంతరం నిద్రించిన గంగయ్య నిద్రలోనే తుది శ్వాస విడిచారు. ఇతనికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు గంగయ్య భార్య ఇటీవల కాలం చేశారు. గ్రామాభివృద్ధిలో గంగయ్య సహకారం మరువలేనిదని గ్రామ సర్పంచ్ కొండవీటి సాంబశివరావు అన్నారు. చెరుకువాడ గ్రామంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపం నిర్మాణంలో గంగయ్య ప్రధాన దాతగా నిలిచారు. గంగయ్య మృతితో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహాదేవపట్నంలోని రైతులతో గ్రామసభ



ఉండి, జనవరి 6, ప్రభాతవార్త : మండలంలోని మహాదేవపట్నం గ్రామంలో రైతులతో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్థానిక తహసీల్దారు కావడి నాగార్జున మాట్లాడారు. గ్రామంలో గత కొంతకాలంగా రీ సర్వే నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షత్రాలకు చెందిన సర్వే నంబర్లకు త్వరలో ఎల్పీఎం నెంబర్లు కేటాయిస్తామన్నారు. దీనిపై అభ్యంతరాల స్వీకరణ కోసం గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా రైతులకు అపోహలు అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. త్వరలో ఫైనల్ గ్రామసభను నిర్వహించి వ్యవసాయ క్షత్రాలకు యల్ పిఎం నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పనిమ సుబ్బలక్ష్మ జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ జుత్తిగ నాగరాజు మాట్లాడారు. రైతుల కోసం కూటమీ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలను తీసుకువస్తుందని వారు చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. తతనంతరం గ్రామంలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రత్నావళి, గ్రామ రెవెన్యూ అధికారి చిన్నారావు, గ్రామ సర్వే డిజిటల్ అసిస్టెంట్ పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి: ఎమ్మెల్యే రాధాకృష్ణ.



తణుకు -జనవరి 6 (ప్రభాతవార్త ):తెలుగుదేశం పార్టీను క్షత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. అమరావతి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి నాంది ఈ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా పలకాలని పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు విజయం సాధించే దిశగా కార్యకర్తలు, నాయకులు క్షత్రస్థాయిలో సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## తాగి వాహనం నడిపితే పదివేల జరిమానా, వాహనం సీజ్




భీమవరం టౌన్, జనవరి 6 : ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనం నడిపితే పదివేల జరిమానాతో పాటు వాహనం సీజ్ చేయబడుతుందని భీమవరం ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ కోటేశ్వరరావు అన్నారు గునుపూడి వైయస్సార్ విగ్రహం వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ప్రజల రాకపోకలతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని వాటికి పార్కింగ్ స్థలాల కోసం ప్లాన్ చేస్తున్నామన్నారు. పండుగ సందర్భంగా దాదాపు 20 రోజులు వరకు ట్రాఫిక్ సమస్య ఎక్కువగానే ఉంటుందని క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కువగా హెల్మెట్ లేకుండా ప్రయాణించ టం, త్రిబుల్ రైడింగ్ , లైసెన్స్ లేకుండా ప్రయాణించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రజలను ఎడ్యుకేట్ చేస్తున్నామని,వారిలో మార్పుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం డి బాజి , పిసి ఎం వాసు పాల్గొన్నారు.

## ఉండి ఎంఈఓ గా లక్ష్మినారాయణ



ఉండి, జనవరి 6, ప్రభాతవార్త :ఉండి మండల విద్యాశాఖ అధికారిగ్గా లక్ష్మనారాయణ నియమితులైనారు. ప్రస్తుతం ఈయన ఆచంట గర్ల్స్ హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు పదోన్నతి పై ఉంటే మండల విద్యాశాఖ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి నియమించారు గతంలో ఎక్కడ ఎంఈఓ గా పనిచేసిన బి జ్యోతి అనారోగ్యం కారణంగా ఎంఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్నారు ఈమె స్థానంలో లక్ష్మనారాయణ ను నియమించారు ఈ సందర్భంగా లక్ష్మనారాయణ ప్రభాతవార్తతో మాట్లాడారు. మండలంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి పనిచేస్తానని చెప్పారు.

### సంక్రాంతి పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదు ఉ కఠిన చర్యలు తప్పవు



పోడూరు, జనవరి06,ప్రభాత వార్త: రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు, జూదం, గుండాట, అక్రమ మద్యపు అమ్మకాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని తహసీల్దార్ సయ్యద్ మోలానా ఫాజిల్ హెచ్చరించారు. ముందస్తు చర్యలలో భాగంగా మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల స్థాయి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పండుగ వేళ శాంతిభద్రతలు భంగం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. తహసీల్దార్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యక్రమాలకు ప్రయత్నాలు జరిగితే వెంటనే గుర్తించి అడ్డుకునేందుకు పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా చట్టాన్ని గౌరవిస్తూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుమారి, ఎంఈఓ, ఏఎస్ఐ, డిప్యూటీ తహసిల్దార్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొని తమ శాఖల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టత తీసుకున్నారు. సంక్రాంతి పండుగను శాంతియుతంగా, భద్రంగా నిర్వహించడమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని నిర్ణయించారు.

## ఉపాధ్యాయునికి సత్కారం



అత్తిలి/ గణపవరం,-జనవరి 6( ప్రభాత వార్త): ఉపాధ్యాయునిగా, గాయకునిగా, రచయితగా, సినీ నటుడిగా వభిన్నరంగాలలో సేవలందిస్తున్న గణపవరం మండలం మొయ్యేరు మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడిచర్ల సత్యనారాయణమూర్తిని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం సి ఎం ఓ చంద్రశేఖర్ సత్కరించారు. గాయకుడిగా సత్యనారాయణ స్వాతంత్ర దినోత్సవ శకట ప్రదర్శన లో విద్యాశాఖ ప్రదర్శన మొదటి స్థానం రావడం కు దోహదం చేశారని అభినందించారు. సత్యనారాయణను సత్కరించారు. ఇతర ఉపాధ్యాయులు కూడా సత్కరించారు.

